ఉదయం ...

విజయవాడ

బుధవారం
20-3-74

OF ANDHRA PATRIKA
Regd. H/VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 60
సంచిక : 341

పుటలు : 4
వెల : 18 పైసలు

ఆగలేలగ్ జా

శత్రుఘ్నసిన్హా, శశికపూర్, శర్మిలా టాగూర్ నటించిన అయ్యుత్తమ వినోదాత్మక చిత్రంగా ప్రజల పత్రికలు చేసోళ్ళతో ప్రశంసిస్తున్నవి. లవా చిత్రం లాంత చక్కగా పుండబుంచలసినే ప్రఖ్యాత దర్శకుడు, నిర్మాత వి. బి. రాజేంద్రప్రసాద్‌గారు, స్క్రీన్‌ప్లే మాష్టారుగా శోభన్ బాబు మ అతని జంటగా మంజుల తో తెలుగులో నిర్మిస్తున్నారు.

అందమైన వజ్రములు

ద్వి గుణీకృతమైన ఆనంద మిచ్చే బహుమతి...! అది మంచిదై వుండాలి పైగా మీరే కొన్నవిధంది శ్రేష్ఠమైన వజ్రములకు పేరు పొందిన

బా పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాస్-3.

యు. పి. ఉభయ శాసన సభల సంయుక్త సమావేశంలో గందరగోళం: గవర్నర్‌పై పేపర్ వెయిట్ల ప్రయోగం

లక్నో, మార్చి 19: నేడు ఉత్తర ప్రదేశ్ ఉభయ శాసన సభల సంయుక్త సమావేశంలో గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్ ప్రసంగాన్ని నిరోధించడానికి సి.పి.ఐ. సాధిత సమాజదళ సభ్యులు మినహా మిగతా ప్రతిపక్షాల సభ్యులు ప్రయత్నించారు.

గత నెల శాసనసభ ఎన్నికలలో తిమ్మిని బమ్మిని చేశారని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు నిరసన తెల్పారు.

ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఏకాండా కాగితాలు, పేపర్ వెయిట్లు గవర్నర్ కూర్చున్న టేబిల్‌పైకి విసిరారు. గవర్నర్‌కుఇరుప్రక్కల విధానసభ సభాపతి శ్రీ వాసుదేవసింగ్, విధాన పరిషత్తు అధ్యక్షుడు డా. వీరేంద్ర స్వరూప్ ఆసీనులై ఉన్నారు.

గవర్నర్ తమ ప్రసంగాన్ని ప్రారంభించగానే ప్రతిపక్షసభ్యులందరి హోరు మొదలైంది. ప్రతిపక్షసభ్యులు నిష్క్రమించిన తరువాత గవర్నర్ తమ ప్రసంగంలోని చివరి కొన్ని వాక్యాలను సమర్పించి సమావేశానికి చదివి వినిపించారు.

శాసనసభ 11 గంటలకు సమావేశం కాగానే సి. పి. ఎం. సభ్యుడు శ్రీ బాజూరామ్ ఎన్నికలలో మోసం జరిగిందని ఆరోపిస్తూ అందుకు నిరసన తెల్పారు. సోషలిస్టుపార్టీ సభ్యులు కొందరు ఆయనకు మద్దతు ఇచ్చారు. ఆ తరువాత కొద్దిసేపటికే ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూనే ఉన్నారు. ఏకాండా కాగితాలు పేపర్‌వెయిట్లు విసురుతూనే ఉన్నారు.

బి.కె.డి, ముస్లిం మజ్లిస్, ఎస్.ఎస్.పి.ల కూటమికి, జనసంఘం, స్వతంత్రకాంగ్రెసు, సోషలిస్టుపార్టీ, సి. పి. ఎం. లకు చెందిన ప్రతిపక్షసభ్యులు సంయుక్త సమావేశం జరుగుతున్న విధానసభ మందిరంనుంచి నిష్క్రమించారు.

ప్రతిపక్షసభ్యులు నిష్క్రమించిన తరువాత గవర్నర్ తమ ప్రసంగంలోని చివరి కొన్ని వాక్యాలను సమర్పించి సమావేశానికి చదివి వినిపించారు.

ఈ గందరగోళంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ చరణ్‌సింగ్, విధానసభ జనసంఘం నాయకుడు శ్రీ మధుప్రసాద్ త్రిపాఠి సభ్యులను తమ స్థానాలకు తిరిగివెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అప్పుడు డా. వీరేంద్ర స్వరూప్ గవర్నర్ తరఫున ఉపన్యాసం చదవవారంభించారు. అప్పటికే ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూనే ఉన్నారు. ఏకాండా కాగితాలు పేపర్‌వెయిట్లు విసురుతూనే ఉన్నారు.

బి.కె.డి, ముస్లిం మజ్లిస్, ఎస్.ఎస్.పి.ల కూటమికి, జనసంఘం, స్వతంత్రకాంగ్రెసు, సోషలిస్టుపార్టీ, సి. పి. ఎం. లకు చెందిన ప్రతిపక్షసభ్యులు సంయుక్త సమావేశం జరుగుతున్న విధానసభ మందిరంనుంచి నిష్క్రమించారు.



విజయవాడ—విశాఖ డీలక్స్ బస్సు సర్వీసుకు రవాణా మంత్రి శ్రీ చొక్కారావు ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

పాట్నా, మాంఘీర్‌లలో మళ్ళీ కాల్పులు; 5 గురి మృతి: బీహార్ శాసనసభ హఠాత్తుగా వాయిదా

పాట్నా, మార్చి 19: పాట్నా నగరంలోనూ, మాంఘీర్ జిల్లాలోను నేడు తిరిగి దవుర్జన్య చర్యలు, గృహదహనాలు, లూటీలు జరిగినప్పుడు పోలీసులు కాల్పులు జరపడంతో ఐదుగురు మరణించారు, 11 మంది గాయపడ్డారు.

పాట్నాలో నేటి ఉదయం మూడు గంటల నేపు కర్ఫ్యూను సడలించిన పిమ్మట తిరిగి 21 గం॥ పాటు కర్ఫ్యూ విధించిన తర్వాత పాట్నాలోని భాజేకలన్, చౌక్ ప్రాంతాలలో పోలీసులు కాల్పులు జరిపారు. భాజేకలన్‌లో కాల్పులలో ఇద్దరు మరణించారని తెలిసింది.

చౌక్ ప్రాంతంలో జనం రాళ్ళు విసిరినప్పుడు పోలీసులు కాల్పులు జరపడంతో ఒక వ్యక్తి గాయపడ్డాడు.

మాంఘీర్‌లో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి, పబ్లిసంపర్కశాఖ రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఆమ్మకంపన్నుకార్యాలయం మొదలైన వాటిపై మూకలుదాడి జరిపి లక్షాని నష్టం చేశారు. ప్రభుత్వ గోదాము లూటీ చేసి నిప్పు పెట్టారు. విద్యార్థి ప్రదర్శనలు, సంఘ వ్యతిరేక శక్తులు, పట్టణంలో విచ్ఛలవిడిగా దవుర్జన్యకాండను సాగించడంతో పోలీసులు పలుచోట్ల కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో ముగ్గురు మరణించడం, పది మంది గాయపడడం జరిగింది. పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయాన్ని జనం పూర్తిగా తగలబెట్టివేశారు.

పాట్నా నగరంలో నేటి ఉదయం 10 గంటల నుండి తిరిగి కర్ఫ్యూ విధించారు. కర్ఫ్యూ రేపు ఉదయం 5 గంటల వరకు అమలులో వుంటుంది.

సైనిక, పోలీసు దళాలు నేడు శకటాలలో నగరంలోని అన్ని ప్రాంతాలలో తిరుగుతూ సగలు బయటకు రావలదని హెచ్చరించారు. బ్యాంకులతో సహా అన్ని వ్యాపార సంస్థలను మూసివేశారు.

నిన్నరాత్రి కర్ఫ్యూలో గడిపిన పాట్నాలో నేటి ఉదయం మామూలు పరిస్థితి నెలకొంటున్నట్లు కనిపించింది. నేడు రోడ్లపై వాహనాలు తిరగటం మొదలు పెట్టాయి. నిన్న పోలీసుకాల్పులలో సలుగురు మరణించినట్లు అస్పత్రి అధికారుల ద్వారా తెలుస్తున్నది.

కర్ఫ్యూ ఉన్నప్పటికీ నిన్నరాత్రి 9 గంటలకు నగరంలో రోడ్లపై గుంపులుగుంపులుగా ప్రజలు తిరుగుచుండటం కనిపించింది.

నిన్న సాయంత్రం పాట్నా — గయా రైలులోని పూన్ పూన్ రైల్వే స్టేషన్‌పై దవుర్జన్యవంతులైన మూకలు దాడి జరిపి అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్‌ను కొట్టి, కొంత డబ్బును అపహరించారని రైల్వే అధికారులు తెలియచేశారు.

పౌర అధికారులను సహాయం చేయటానికి కాకేదు. ముగ్గురు మంత్రులు కొంతమంది సభ్యులు సభలో కనిపించారు.

శాసనసభను మార్చి 21 వరకు వాయిదా వేశారు.

న్యూఢిల్లీ, మార్చి 19 : పాట్నా అల్లర్లపై చర్చ జరుపటానికై జనసంఘ్ నాయకుడు ప్రతిపాదించవలసిన వాయిదా తీర్మానానికి నేడు లోక్‌సభలో అనుమతిలభించలేదు. వాయిదా తీర్మానం ప్రతిపాదనకు అవసరమైన 50 మంది సభ్యుల మద్దతు లభించలేదు.

మోంఘీర్‌లో దౌర్జన్యాలు: రైలుకు నిప్పు

మోంఘీర్ జిల్లాలో నేటి ఉదయం అల్లరి దవుర్జన్య సంఘటనలు జరిగాయి.

పట్నాకు అందిన మోంఘీర్—జమాలపుర్ రైలులో నూరాలు ఒక ప్యాసింజరు రైలుకు నిప్పుపెట్టినట్లు తెలుస్తున్నది. ఇంజన్‌ను విడదీసి డ్రైవరు ఇంజన్‌ను రక్షించగలిగాడు.

విద్యార్థి ప్రదర్శకులు నేటి ఉదయం ప్రభుత్వ కార్యాలయాలు కర్టాలు పుస్తకాలు ప్రింటింగ్ దాడి జరిపి వాటిని లూటీ చేశారు. పోలీసులకు ప్రదర్శకులకు హోరా హోరీ పోరాటం జరిగింది.

ప్రదర్శకులు కోరగానే పోస్టల్‌శాఖ ఉద్యోగులు పదవీరాజీనామా చేయటకు సిద్ధపడ్డారు.

ముజఫర్‌పూరులో నిన్న జరిగిన అల్లర్లలో ప్రదర్శకులు ఎన్. డి. ఐ. గృహాన్నొక్కసారి, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిపైనా రాళ్ళు విసిరారు. పోలీసులు వచ్చి ప్రదర్శకులను తరిమివేశారు. లూర్పు చంపారన్‌జిల్లా ముఖ్య పట్టణమైన మోతిహారిలో విద్యార్థులు పెద పూరేగింపు జరిపారు. వీరు పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయానికి నిప్పుపెట్టాలనివిఫలప్రయత్నం చేశారని తెలుస్తున్నది.

బేగుసరాయి జిల్లా ముఖ్య పట్టణంలో విద్యార్థులు శాంతియుతంగా ప్రదర్శనలు జరిపారు.

శాసనసభ వాయిదా

బీహారు శాసనసభ నేటి ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభించగానే సభాపతి శ్రీ హరినాథ్‌మిశ్రా సభను వాయిదా వేశారు. సభను వాయిదా వేయటానికి ఆయన కారణం చెప్పలేదు.

నిన్న మంత్రులకు చెందిన కిందరు రక్షక సిబ్బంది శాసనసభ సిబ్బందిపై అత్యాచారం జరిపారని ఆరోపిస్తూ శాసనసభ సిబ్బంది నేడుసమ్మెకు పూనుకున్నారు.

పాట్నాలో కర్ఫ్యూ విధించబడిన గంట తరువాత శాసనసభ సమావేశం ప్రారంభమైంది. సభకు ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ హాజరు ఈ ప్రకటనలో ఖండించారు.

పాట్నాలో ఇద్దరు కేంద్ర మంత్రులు

పాట్నా, మార్చి 19 : రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రాం, రోజీయాంగమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, మొన్నటినుంచి హింసా చర్యలకు దహనకాండకు, లూటీలకు నిలయంగావున్న పాట్నానగరంలో పరిస్థితులను స్వయంగా తెలుసుకోవడానికిగాను ఢిల్లీ నుంచి నేడు విమానం మీద ఇక్కడకు వచ్చారు.

ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీ భగవత్‌జా అజాదీ (ఎం పి) శ్రీ బలిరాంభగత్ (ఎం. పి.), శ్రీ ద్వారకానాథ్ తివారి (ఎం. పి.) కూడా వీరితో వచ్చారు.

కేంద్రమంత్రులు ఇద్దరూ విమానాశ్రయంనుంచి నేరుగా రాజభవన్‌కు వెళ్ళారు. ఆ వెంటనే గవర్నరు శ్రీ ఆర్. డి. భండారే, ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్‌లతో కొన్ని స్థానిక సమాలోచనలు ప్రారంభించారు.

శ్రీమతి తారకేశ్వరిసిన్హా, మాజీ—కేంద్ర మంత్రి, బీహారు సంస్థా కాంగ్రెసు నాయకురాలు ఢిల్లీ నుంచి ఒక ప్రకటన చేస్తూ బీహారులో మామూలు పరిస్థితులు నెలకొల్పడంలో విజ్ఞతైనవారందరూ కేంద్రాన్ని సమర్థించాలని, విద్యార్థులపై బలప్రయోగం కంటే వారితో సమాలోచనలు సాగించడానికి రాష్ట్ర అధికారులు ఆయత్తం కావాలన్నారు బీహారులో అల్లర్లను, దహనకాండను ఆమె ఈ ప్రకటనలో ఖండించారు.

గార్సియా దీవిలో పరిమిత స్థాయిలో స్థావరం: అమెరికా ప్రకటన

వాషింగ్టన్, మార్చి 19 : హిందూ మహాసముద్రంలోని డిగోగార్సియా దీవిలో వ్యూహాత్మకమైన బి—52 బాంబర్ విమాన స్థావరాన్ని సంకోచిత ఉద్దేశ్యం అమెరికాకు లేదని అయితే అత్యవసరమని భావించిన పరిస్థితులలో ఈ స్థావరం వినియోగం చేయబడవచ్చునని అమెరికా రక్షణశాఖకు చెందిన ఇద్దరు అధికారులు చెప్పారు.

అమెరికా ప్రతినిధుల సభలోని రక్షణ వ్యవహారాల ఉప సంఘం సమావేశంలో సైనిక శాఖల ప్రధానాధికారి అడ్మిరల్ థామస్ మూరర్, రక్షణశాఖ మంత్రి విలియం క్లెమెంట్‌లు నిన్న సాక్ష్యమిస్తూ పై విధంగా చెప్పారు.

గార్సియాదీవిని వాకాస్థావరంగా పరిమిత స్థాయిలోనే అమెరికా వినియోగించుకుంటుందని వారు చెప్పారు. ప్రస్తుతం అక్కడ చిన్న వార్తాప్రసార కేంద్రం కలదని దీని అభివృద్ధి పరచడానికి 290 లక్షల డాలర్లు అవసరమని వారు కోరారు.

అక్కడి విమానాశ్రయంలో రన్‌వేను నాలుగు వేల మీటర్లకు పెంచాలని తలపెట్టామని, ఈ పని జరిగినా బి—52 బాంబరు విమానాలు నిరంతరం అక్కడకు వెళ్ళడానికి స్థలంసరిపోదని అయినా పరిమిత సంఖ్యలో వాటిని పంపే అవకాశం లేకపోలేదని క్లెమెంట్ చెప్పారు.

భారత్, ఎమెన్ ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 19 : గార్సియా దీవిలో సైనిక స్థావరాన్ని అమెరికా నెలకొల్పడంవల్ల భారత్, ఎమెన్‌లు నిన్న ఇక్కడ ఒక సంయుక్త ప్రకటనలో తీవ్రాందోళన తెలిపాయి.

ఎమెన్ విదేశాంగమంత్రి మహమ్మద్ సాలేముల్ వారం రోజుల పర్యటన ముగిసిన సందర్భంగా ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

—:o:—

తిరువేంద్రం, మార్చి 19 : గంధం చెక్క, లోజిప్ వజ్రాల ఎగుమతి వాణిజ్యం కేరళ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని యోచిస్తున్నది.

చికిత్సకోసం ముజీబ్ మాస్కో పయనం

ఢాకా, మార్చి 19 : బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ చికిత్స పొందే నిమిత్తం నేడక్కడి నుంచి మాస్కో బయలుదేరి వెళ్ళారు. వారి వెంట ఆయన సరిణి కూడా వెళ్ళారు.

మాస్కో నుంచి ప్రత్యేక విమానంవచ్చింది. దీనిలో ఇద్దరు సోవియెట్ వైద్య నిపుణులు కూడావున్నారు. వీరందరూ కలసి ఆ విమానంలో మాస్కో వెళ్ళారు. ముజీబ్ శ్వాసకోశ సంబంధమైన వ్యధలో బాధపడుతున్నారని పేర్కొనబడింది.

ముజీబ్ వయస్సు 54 సంవత్సరాలు. ఈయన చికిత్సకోసం విదేశాలకు వెళ్లడం ఇది రెండవసారి. 1972 లో లండన్‌లో ఇన్నాళ్ల చికిత్స చేసుకుంటున్నారు. నేడు సోవియెట్ విమానం ముజీబ్ బృందాన్ని తీసుకుని ఉదయం 7—30 గంటలకు ఢాకానుంచి బయలుదేరి వెళ్ళింది.

ముజీబ్ తిరిగి వచ్చేవరకు సీనియర్‌మంత్రి సయ్యద్ నజ్రుల్ ఇస్లామ్ తాత్కాలికంగా ప్రధానమంత్రి బాధ్యతలు నిర్వహిస్తారు.

ఏడు కొండల స్వామికి వచ్చే కొబ్బరి ముక్కలు రు. 90 వేలకు వేలం

తిరుమల, మార్చి 19 : 1974 ఏప్రిల్ నుండి 1975 మార్చివరకు ఇక్కడ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో యాత్రికులు సమర్పించుకునే కొబ్బరికాయల ముక్కలు వేలంలో రు. 90 వేలకుపోయాయి.

గత ఏడాది యీ కొబ్బరి ముక్కల వేలంవల్ల దేవస్థానానికి రు. 42 వేలు మాత్రమే ఆదాయం వచ్చింది.

ఇదేడ్ల క్రితం యీ కొబ్బరి ముక్కలను దేవస్థానం పలుపోర శాలలకు కొద్దిగా వినియోగిస్తూ మిగిలినవారు తక్కిన కొబ్బరి ముక్కలను చేలాలు సిబ్బంది, స్థానికులు ఉచితంగా ఇళ్లకు తీసుకువెళ్ళేవారు (స్వేచ్ఛ

"ఇంత ఆలస్యం అయిందేవీ అని అడుగుతూ ఉంటే జవాబు చెప్పలేని మంత్రిలా అలా వెళ్లిపోతారేం?"

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాదు, మార్చి 19 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల 23 న ఢిల్లీవెళ్లి ప్రధాని శ్రీమతిఇందిరాగాంధి ఆరోగ్యశాఖామంత్రి డా. కరణ్‌సింగ్‌ను కలుసుకొని రంగారెడ్డి—కాకతీయ వైద్యకళాశాలల రికగ్నిషన్ రద్దు గురించి అండియన్ మెడికల్ కౌన్సిల్ చేసిన సిఫార్సుపై సమాలోచనలు జరుపుతారు. ఏ పరిస్థితులలోను ఈ రెండు కళాశాలల వైద్యవిద్యార్థుల శ్రేయస్సుకు భంగం కలగరాదని ముఖ్యమంత్రి వారికి వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేస్తారు.

ముఖ్యమంత్రి ఆ సాయంకాలం విమానంలోనే తిరిగి హైదరాబాదుకు వస్తారు.

గుజరాత్, బీహారులలో ప్రతీప శక్తులకు ప్రతిఘటన: కాంగ్రెసు పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 19: గుజరాతీ, బీహారులలో చెలరేగిన హింస, అభివృద్ధి నిరోధక శక్తులను ప్రభుత్వ స్థాయిలోను, రాజకీయ స్థాయిలోను గట్టిగా ఎదుర్కొనడం అవసరమని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నేడిక్కడ జరిపిన సమావేశంలో అభిప్రాయపడింది.

తీవ్ర అతివాదులు, తీవ్ర మితవాదులు కలసి ఈ రెండు రాష్ట్రాలలోను అల్లర్లను దవుర్జన్యకాండను సృష్టిస్తున్నారని సమైక్య కాంగ్రెసు పార్టీ కృషి ద్వారా నే ఈ పరిస్థితిని ఎదుర్కొనడం సాధ్యమని కొందరుసభ్యులు చెప్పారు.

క్రమశిక్షణతో వ్యవహరించని వారిపై గట్టి చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు కోరారు.

1974 ఏప్రిల్‌లో 17 వేల టన్నుల బియ్యాన్ని మార్కెట్‌లోనికి విడుదలచేస్తారు 1974 మార్చిలో 13 వేల టన్నుల బియ్యాన్ని మాత్రమే విడుదల చేశారు. 1973 ఏప్రిల్‌లో 10400 టన్నుల సరుకును మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. 1973లో 12 వేల చౌక డిపోలు వుండగా ఈ వాడు 14 వేల చౌక డిపోలు రాష్ట్రంలో వున్నాయి. ప్రభుత్వం నేడొక పత్రికా ప్రకటనలో పై విషయాలను తెలియజేసింది.

ఏప్రిల్‌లో పంపిణీకి 17 వేల టన్నుల బియ్యం విడుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి19: ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టడానికి వీలుగాఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏప్రిల్ నెలలో ప్రభుత్వ పంపిణీ పద్ధతి ద్వారా పంపిణీ చేయడానికి యుక్త పరిమాణంలో బియ్యాన్ని విడుదల చేయాలని నిర్ణయించింది.

దుర్భర పర్గాల అవసరాల గురించి ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతాల పంటి పోట్లు పుడే తక్కువ జీతం ఉద్యోగుల అవసరాలు గురించి ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకోవాలని అవసరమయితే వారికి చౌక దుకాణాలను ఏర్పాటు చేయాలని బిల్లు కలెక్టర్లకు ఆదేశాలు అందాయి.

1974 ఏప్రిల్‌లో 17 వేల టన్నుల బియ్యాన్ని మార్కెట్‌లోనికి విడుదలచేస్తారు 1974 మార్చిలో 13 వేల టన్నుల బియ్యాన్ని మాత్రమే విడుదల చేశారు. 1973 ఏప్రిల్‌లో 10400 టన్నుల సరుకును మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. 1973లో 12 వేల చౌక డిపోలు వుండగా ఈ వాడు 14 వేల చౌక డిపోలు రాష్ట్రంలో వున్నాయి. ప్రభుత్వం నేడొక పత్రికా ప్రకటనలో పై విషయాలను తెలియజేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని పర్యటన: ఏప్రిల్ 6, 7 తేదీలలో

హైదరాబాద్, మార్చి 19: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఏప్రిల్ 6—7 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌కు వస్తారు.

హైదరాబాదు, విజయవాడ సందర్శిస్తారు. విజయవాడ ధర్మల్ కేంద్రానికి శంకుస్థాపన చేస్తారు.

కళాశాలల పని తీరు పరిశీలనకు మూడు సంఘాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19 : రాష్ట్రంలోని మూడువిశ్వవిద్యాలయాల ప్రాంతాలలోను వివిధ కళాశాలలు పనిచేస్తున్నతీరును, పనితి సాధన సంపత్తి సౌకర్యాలను తనిఖీ చేయడానికి మూడుసంఘాలను నియమించడానికి నిన్న ఇక్కడ విద్యామంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయించబడింది.

సమావేశం నిర్ణయాలను విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు శనివారఉదయం సచివాలయంలో పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ప్రతి విశ్వవిద్యాలయ ప్రాంతానికి ఏర్పాటు చేసే సంఘానికి ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు అధ్యక్షులుగా వుంటారు. విశ్వవిద్యాలయ యూజమాన్యం ప్రతినిధి ఒకరు, ప్రయివేట్ కళాశాలల యూజమాన్యం ప్రతినిధి ఒకరు, జిల్లా విద్యాశాఖాధికారి లేదా ఒక ప్రభుత్వ కళాశాల ప్రధానాచార్యుడు, ఒక శాసన సభ్యుడు, ఒక విద్యార్థి ప్రతినిధి ఈసంఘంలో సభ్యులుగా వుంటారు. విశ్వవిద్యాలయ ప్రాంతంలోని కళాశాల లన్నింటిని ఈ సంఘం తనిఖీ చేస్తుంది. ఆయా కళాశాలల్లో లభించే సౌకర్యాలు, పనితి, సాధన సంపత్తి పరిపాలన జరుగుతున్నతీరు గురించి ప్రభుత్వానికి సమగ్ర నివేదికసమర్పిస్తుంది.

ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలు పని చేస్తున్న పరిస్థితులు ఈ సంఘం నివేదికల్లో వెలుగులోకి రాగలవని మంత్రి వివరించారు. ఈ సంఘాలు మేనేజిమెంటు వారికి నివేదిక పూర్తి చేస్తాయి.

ఇటీవల ఇక్కడ మూడురోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి విద్యా సదస్సు ఆనంతరం విద్యాశాఖామంత్రి నిన్న సచివాలయంలో ప్రయివేటు కళాశాలలయాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి మూడువర్గాల ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశాలు జరిపి చర్చించారు.

విద్యాశాఖ కార్యదర్శి, విద్యాశాఖ డైరెక్టర్, ఉన్నత ప్రభుత్వోద్యోగులు ఈ సమావేశాలకు హాజరయినారు. మూడు ఎఫ్యిలియేటింగ్ యూనివర్సిటీల ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. మూడు విశ్వవిద్యాలయాల ప్రాంతాలలో పరిస్థితులు పరిశీలించడానికి మూడు సంఘాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

నిన్న ముఖ్యమంత్రి కూడా మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, విద్యార్థి ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేశారు. తెలుగులో విద్యార్థులు చేయడానికి విద్యార్థులు ముందు రావడానికిగా ప్రొఫెసర్లు కల్పించాలని ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమయింది. ఇందుకు తెలుగు బోధన భాషగా విద్యార్థులకు ఇచ్చేటట్లు కోర్సులు రూపొందించాలని అనేకమంది సూచించారు. విశ్వవిద్యాలయాల సెనెట్, సిండికేట్, అకడమిక్ కౌన్సిల్‌లో విద్యార్థులకు ప్రాతినిధ్యం పుండాలని విద్యారి నాయకులువాదించారు. విద్యార్థులకు ప్రాతినిధ్యం పుండాలనే విషయం సూత్రప్రాయంగా అంగీకరించబడిందనీ, అయితే అది నిబంధనలేయాలో ప్రభుత్వం పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఇందుకు సంబంధించిన వారితో చర్చించి, విద్యార్థి ప్రతినిధులను ఎంపికచేసి, సాధ్యమయినంత త్వరలో ప్రభుత్వ పరిశీలనకు పంపాలని నిర్ణయించబడింది.

ఉపాధ్యాయుల సమస్యలపై హైకోర్టు కొన్ని తీర్పులను యిచ్చినప్పటికీ ప్రభుత్వ పక్షాన్ని జారీలో జాప్యం జరుగుతున్నందున విద్యామంత్రి ఉపాధ్యాయ ప్రతినిధులతో జరిపిన చర్చలలో వెల్లడయింది.

ఈ సందర్భంలో సత్వర చర్యలు తీసుకోవడానికి విద్యాశాఖ కార్యదర్శి అధ్యక్షుడుగా ఉపాధ్యాయ సంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

విద్యాశాఖ ఉప కార్యదర్శి ఈ సంఘం సమావేశకర్తగా వ్యవహరిస్తారు. విద్యాశాఖ డైరెక్టర్ అర్థిక శాఖ ఉప కార్యదర్శి అధికార సభ్యులుగా ఉంటారు. శాసన సభ్యులు సర్వశ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం, పి. భుజంగరావు, పి. రామబ్రహ్మం అనధికార సభ్యులుగా వుంటారు.

జూనియర్ డాక్టర్లు అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 19 : జీతాల పెంపకం వంటి కొన్ని కోరికలను సాధించుకునేందుకు జూనియరు డాక్టర్లు 28 రోజులుగా కొనసాగిస్తున్న సమ్మె సందర్భంగా జూనియర్ డాక్టర్ల కార్యవర్గ సంఘం ప్రధాన కార్యదర్శి డా. రంగారావుసహా 11 మంది ఇతరులను పోలీసులు నేడు వైద్య శాఖ డైరెక్టరేట్ వద్ద నిర్బంధంలోకి తీసుకొనడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

పోలీసులు డా. రంగారావుసహా తదితరులను తమ వ్యాన్‌లో తీసుకు వెళ్ళేముందు వారిపై చేయి చేసుకున్నారని జూనియరు డాక్టర్ల ప్రతినిధి ఒకరు చెప్పారు.

సమ్మెచేస్తున్న డాక్టర్లు అంతకు ముందు డా. ఎం.సి. హాల్‌లో సమావేశం జరిపారు. తమ కోరికల పరిష్కారానికి వైద్యశాఖ డైరెక్టర్ ఒక బోధాల కల్పిస్తున్నారని వారు తమ సమ్మెను విరమించుకోవాలని వారు తమ వైద్యశాఖ డైరెక్టరేట్‌కు నివేదించారు.

జూనియర్ డాక్టర్లను బలవంతగా డైరెక్టరేట్‌లో ఉద్యోగులు బయటకువచ్చి ప్రదర్శనలో చేరారు.

తరువాత పోలీసు అసిస్టెంట్ కమిషనర్ నాయకత్వాన పోలీసు బృందం హుటాహుటిన అక్కడకు వచ్చింది.

ఉస్మానియా వైద్య కళాశాల ఆస్పత్రివద్ద జూనియర్ డాక్టర్ల సమ్మె నేడు మూడవ రోజుకూడా కొనసాగింది.

సంచార విముక్త జాతుల విద్యార్థులకు ఫీజులు మినహాయింపు

విజయవాడ, మార్చి 19 : ఆంధ్రప్రదేశ్ భట్టరాజ సంఘం కోరికపై సంచారవిముక్త జాతులకు చెందిన విద్యార్థులకు ట్యూషన్ ఫీజు పూర్తిగా మినహాయించిన ఆర్డరును 30.1.74వ తేదీన అన్ని జిల్లాలకు అందచేసినట్లు డి. వి. ఇ. తెలుపు పరిచయిన వైద్య సంఘములకు చెందిన విద్యార్థులు ఇకపోయిన ట్యూషన్‌ఫీజు చెల్లించవలసిన పరిస్థితిని నివారించే ఆర్డరులు ఇంటర్‌కు అందిన లేదనీ విద్యార్థులు తమకు తెలియ పరచిన యెడల ప్రొకాసీ పంపగలమని రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ బి. సి. నారాయణరావు ఒక ప్రకటన చేశారు.

నైవేలి, కల్పకం కేంద్రాల నుంచి ఆంధ్రకు విద్యుచ్ఛక్తి లభ్యం కాకపోయే సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 19 : తమిళనాడులోని కేంద్రరంగం ప్రాజెక్టులు నైవేలి విద్యుచ్ఛక్తికేంద్రం, కల్పకం అణువిద్యుత్ కేంద్రంలనుంచి ఆంధ్రప్రదేశ్‌కు విద్యుచ్ఛక్తి బాగా లభించకపోవచ్చు.

నైవేలి, కల్పకం విద్యుచ్ఛక్తి కేంద్రం ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తి దక్షిణాది రాష్ట్రాలన్నీ సమానంగా పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ చాలాకాలంగా వాదిస్తున్నది. నైవేలిలో ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తిలో 50 శాతం విద్యుత్తును ఆంధ్రప్రదేశ్, నైవేలి, కల్పకం, కేరళ రాష్ట్రాలు సమానంగా పంచుకొనడానికి అనుమతించేందుకు తమిళనాడు ముందట సంసిద్ధత తెల్పింది. మిగతా 50 శాతం విద్యుత్తును తాను వినియోగించుకోవాలని కున్నది. అయితే ఆంధ్రప్రదేశ్ ఇందుకు అక్షేపణ తెల్పింది. నైవేలి విద్యుత్ కేంద్రం, కేంద్రరంగంలో ఏర్పాటైనందున ఆ కేంద్రంలో ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తి సంబంధిత దక్షిణాది రాష్ట్రాలన్నీ సమానంగా పంచుకోవలసి వాదాన్ని పునరుద్ఘాటించింది.

ఆ మీదట తమిళనాడు మంత్రి అడుగు ముందుకు వేసి నైవేలి, కల్పకం విద్యుచ్ఛక్తి కే

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. ఫాల్గుణ. బ. ద్వాదశి
1974 వ సం. మార్చి 20 బుధవారం
బుధ: బ. ద్వాదశి: రా. 11.46, శ్రవణం ఉ. 10.01, వర్జ్యం: వ. 2.25 మొదలు 4.11 వరకు.

1974 వ సం. మార్చి 21 గురువారం. గురు: బ. త్రయోదశి: రా. 1.21, ధనిష్ట: వ. 12.23, వర్జ్యం: రా. 8.09 మొదలు 9.53 వరకు.

శవలేంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఉరులేయని యొవరించిన
పరవర యిప్రియము తన మనంబునకును దా
నొరులకు నది సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల తెల్లన్
(సుభాషితము)

శ్రీ ప్రమాదినామ సం. ఫాల్గుణ బ. ద్వాదశి
బుధవారం

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్

—:o:—

సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి రాష్ట్ర శాసనసభకి సమర్పించిన బడ్జెట్ నాలుగు నెలల కోసం "వోట్ ఆన్ ఎక్కౌంట్" పద్ధతి మీద తయారు చేసినదే అయినప్పటికీ, ఈ బడ్జెట్‌లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత వరకయినా కనిపిస్తుందని ఊహించవచ్చు. అన్ని రకాల అంకెలనీ లెక్కలోకి తీసుకుని ఆర్థిక మంత్రి మొత్తం తరుగుదల రు. 17.20 కోట్లు ఉండవచ్చునన్నారు. ఈ తరుగుదలని భర్తీ చెయ్యటానికి ఆయన మనూళ్లనిమెరుగుపరచటం, కేంద్ర సహాయాన్ని తెచ్చుకోవటం, అదనంగా వనరులని సమీకరించటం—ఈ పద్ధతుల మీద ఆధారపడదలచుకున్నట్లు చెప్పారు. ముందు ముందు రాబోయే కాలంలో ఎన్నో పరిణామాలు—ఎదురు చూసినవి, ఎదురు చూడనివి—ఇప్పుడు సమర్పించబడిన బడ్జెట్ స్వరూపాన్ని పూర్తిగా మార్చి వెయ్యవచ్చు. లోటు అనుకున్న దానికన్నా ఎంతో అధికంగా ఉండే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా మారుతుందో అప్పటికి కొంత స్పష్టంగా తెలుస్తుంది. ఇంతలో ఆర్థిక మంత్రి వివరించిన కొన్ని అంశాలు కొంచెం ఆశకలిగించేట్లుగానే ఉన్నాయి. ఆరవ ఆర్థిక సంఘం సిఫార్సుల ఫలితంగా అయిదవ ప్రణాళికా కాలంలో...వినులు బాటు... రు.191.20 కోట్లు ఉంటుందని ఆయన అన్నారు. 1974-75 లో బాగా పండే భూముల వైశాల్యాన్ని 22 లక్షల 14 వేల హెక్టారులకి పెంచటానికి పథకాలు వేయబడినాయట. రాష్ట్రంలో పాడి అభివృద్ధి కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయట. చేపల పరిశ్రమని పెంచటానికి కూడా కృషి జరుగుతున్నట్లు శ్రీ రామచంద్రారెడ్డిగారు చెప్పారు. ఎన్నో చోట్ల వివిధ కర్మాగారాలు నెలకొల్పటానికి అవకాశాలు ఉన్నాయని ఆయన వెల్లడించిన వివరాలని బట్టి గ్రహించవచ్చు. "నీటి సాగు" మీద ఖర్చు కోసం కేటాయించిన మొత్తం రు. 27.50 కోట్లు దీనిని ప్రభుత్వం ఎంత ముఖ్యంగా పరిగణిస్తున్నదో సూచిస్తుంది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఎంత పెరుగుతుందో తెలుపటానికి ఆర్థిక మంత్రి కొన్ని వివరాలు ఇచ్చారు. తక్కిన వాటి సంగతి అలాగ ఉండగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రాముఖ్యతని గుర్తించి కూడా రాష్ట్రంలో బొగ్గు ఉత్పత్తిపట్ల ప్రత్యేకమయిన శ్రద్ధ చూపబడుతోంది. విద్యారంగంలో అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు తయారయి ఉన్నాయని బడ్జెట్ ప్రసంగం తెలుపుతోంది. ఉద్యోగావకాశకార్యక్రమాలు గ్రామాల్లోనుంచి నీటిసరఫరా, నగరఅభివృద్ధి, వీటితో బాటు "దుర్బలవర్గాల సంక్షేమం" కూడా ప్రభుత్వం వారి దృష్టిని తప్పలేదు. "రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా, రాష్ట్ర ప్రణాళికలో పెట్టుబడులు పెరగటం ఎంత అవసరమో, అంత అవసరం కేంద్ర రంగం నుంచి, ఆర్థిక సంస్థల నుంచి పెట్టుబడులని సంపాదించుకోగలగటం" అని ఆర్థిక మంత్రి ఒకచోట అన్నారు. "మన నాల్గవ ప్రణాళికా వ్యయ వినియోగంలో పెరుగుదల మూడవ ప్రణాళికలోకన్నా 19 శాతం మాత్రమే—మొత్తం రాష్ట్రాలన్నిటి పెరుగుదల 62శాతం. కొన్ని రాష్ట్రాల... పెరుగుదల...117 శాతం" అని కూడా ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న సమస్యలు ఎటువంటివో ఈ అంకెలు కొంతయినా సూచిస్తాయి.

పాట్నా పోలీసు కాల్పులలో 5గురు మృతి; కర్ఫ్యూ విధింపు

పాట్నా, మార్చి 19: ఫుల్ బీహార్ శాసన సభను ఘెరావ్ చేయబోయే విద్యార్థులు యుద్ధిస్తుండగా, వారి నుంచి పోలీసులకు మరాలు తగిలడంతో వారిని చెదర్చేందుకు పోలీసులు కాల్పులు జరిపారు. ఇద్దరు విద్యార్థులు వ్యక్తులు మరణించారని అధికారికంగా ప్రకటించారు. కాల్పులలో ఐదుగురు సామాన్య పౌరులు మరణించారని విద్యార్థి కార్యవర్గ సభ్యుడు ఒకరు ఆరోపించినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఖండించారు.

ప్రదర్శనలకు, పోలీసులకు జరిగిన సంఘర్షణలో పోలీస్ సిబ్బంది, అధికారులు, మేజిస్ట్రేట్లు మొత్తం 40 మందికి పైగా గాయపడ్డారనీ, ప్రదర్శకులలో 22గురికి గాయాలు తగిలాయనీ ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

విద్యార్థులు, లభివృద్ధి నిరోధక శక్తుల పోలీసులతో సంఘర్షణకు దిగడం, అస్తు అగ్నిసూచక బాణాన్ని నిరోధించారు.

అస్తు ధ్వంసం చేయడంవల్ల పరిస్థితి అధ్వాన్నం కావడంతో శాంతి భద్రతల రక్షణకు మధ్యాహ్నం 2 గంటలకు సైన్యాన్ని పిలిపించారు. అయితే దుర్మార్గాలు, గృహదహనాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. అందువల్ల పట్టణంలో కర్ఫ్యూ విధించారు.

రైలు మార్గాన్ని పలుచోట్ల మూసివేసి పాడు చేసినందువల్ల, ప్రధాన మార్గాలలో - పాట్నాద్వారా— పెట్టే రైళ్లన్నిటినీ తూర్పు రైల్వే ఉదయం 11 గంటలకంటే రద్దు చేసింది.

పాట్నా జంక్షన్ వద్ద పాట్నా—టాటా ఎక్స్‌ప్రెస్ తాలూకు మూడు పెట్టెలను మరాలు తగులబెట్టారు. పాట్నా రైల్వే స్టేషన్‌లోని సిగ్నల్ పోస్టు కూడా తగులబెట్టారు. పైగా మంటలను అర్పకుండా అగ్నిసూచక బాణాన్ని నిరోధించారు.

విద్యార్థులు, లభివృద్ధి నిరోధక శక్తులు పోలీసులతో సంఘర్షణకు దిగడం, అస్తు అగ్నిసూచక బాణాన్ని నిరోధించారు.

73–74 లో పారిశ్రామిక ఉత్పత్తి తగ్గుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19 : ఆంధ్రప్రదేశ్‌లో 1971—72లో పారిశ్రామికాభివృద్ధి సూచి సంఖ్య 303 కాగా అది 1972—73లో 281?, 1973—74లో 262కి తగ్గిపోయిందని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నిన్న శాసనసభలో బడ్జెట్టు ప్రతిపాదిస్తూ తెలియజేశారు.

రాష్ట్రంలోని రెండు ప్రాంతాలలో ఉన్నట్టుగా రెండు పారిశ్రామిక సమాయిక చట్టాల స్థానే రాష్ట్రమంతటికి సమగ్ర చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వము అనుకుంటున్నదని ఆయన వెల్లడించారు.

వ్యవసాయంలో పరిస్థితి ఉత్సాహజనకంగా ఉన్నమాట వాస్తవమేనని ఆర్థిక మంత్రి అన్నారు. వ్యవసాయం అధారంగా గల పరిశ్రమలకు వ్యవసాయ ముడి పదార్థాల అందుబాటులో లేకపోవటం ఈ ఏడాది విద్యుత్ కొరత మొదలయినవి పారిశ్రామిక ఉత్పత్తి క్షీణించడానికి కారణాలని ఆయన వివరించారు. మొత్తంమీద 1973—74లో పెరుగుదల 5.9 శాతం ఉన్నదని ఆర్థికమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల అభివృద్ధికి ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వెనుకబడిన ప్రాంతాలుగా ప్రకటించబడిన చోట్లలో పరిశ్రమలు పెట్టుకొనడానికి కేంద్రం నుండి 15 శాతం మొత్తం విరాళంగా లభిస్తుందని ఆయన తెలిపారు. జిల్లా రాష్ట్ర స్థాయిలలో సమన్వయ సంఘాలనుఏర్పాటు చేయడానికి కూడా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

ఖమ్మం, తాడేపల్లిగూడెంల్లో పాడి కేంద్రాలు: మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19: రాష్ట్రంలో పాడి పరిశ్రమాభివృద్ధికి ప్రాధాన్యం లభ్యమవుతుగుతోందని చెప్పి ఏడాది ఖమ్మం, తాడేపల్లిగూడెంలో కొత్తగా పాడి కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని తలపెట్టడం జరిగిందనీ అర్థికమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నిన్న శాసనసభలో తమ బడ్జెట్టు ప్రసంగంలో తెలియజేశారు.

కర్నూలు జిల్లాలో రెండు పాలశీతల కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు కూడా ఆయన తెలిపారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ఒక పాలపొడి కర్మాగారం ఏర్పాటు కావచ్చునని కూడా ఆయన వెల్లడించారు. హైదరాబాద్ కేంద్ర పాడి క్షేత్రంలో వేరుశనగ ఆధారంగా వుండే టోన్ పాల ఉత్పత్తికి ఒక మిల్‌టోన్ కేంద్రం ఏర్పాటు చేయాలని సంకల్పించామనీ యిందులో రోజుకు 3 వేల లీటర్ల పాలు ఉత్పత్తి కావచ్చునని కూడా మంత్రి వెల్లడించారు.

చనిపోయిన పశువుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందనీ వారి స్థితి తెలిపారు.

గతంలో మెరుగు పర్చటానికి గాను ఒక ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి చెప్పారు.

దుర్బల వర్గాల సంక్షేమాన్ని గురించి మంత్రి ప్రస్తావిస్తూ యా వర్గాల ఆర్థికాభివృద్ధికి పూదే శించిన కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల ఆర్థిక సంస్థను నెలకొల్పిందనీ యా సంస్థలో ప్రభుత్వ వాటా ధనం కింద 38.15 లక్షల రూపాయలు మొదలుగా సమకూర్చటం జరిగిందని 1974—75లో మరో 30 లక్షలు కేటాయించబడవచ్చునని చెప్పారు. వెనుకబడిన వర్గాలకు కూడా యిలాంటి సంస్థ ఒకదానిని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు.

రిక్షా కార్మికుల సహకార సంఘాలకు ప్రాథమిక సహకార సంఘాలకు ఉపాధికల్పన నిమిత్తం ఏర్పాటయిన యితర సహకార సంఘాలకు సహాయాన్ని సమకూర్చడానికి వచ్చే యేడాది 14.5 లక్షల రూపాయల మొత్తం కేటాయించబడినదని మంత్రి తెలిపారు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితి బాగా మెరుగు: ఆర్థికమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 19 : ఆర్థిక మంత్రి శ్రీ నూకలరామచంద్రారెడ్డి నిన్న శాసనసభలో తమ బడ్జెట్ ప్రసంగంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, వర్షాభావం కారణంగా 1972—73 లో రాష్ట్రం ఆదాయం బాగా క్షీణించిందనీ, అయితే వాతావరణం పరిస్థితులు బాగుండడం మూలాన, 73—74లో సాధారణ స్థితి తిరిగి ఏర్పడటం మూలాన మళ్లీ ఆనుకూల పరిస్థితి ఏర్పడిందనీ, 1973 ఖరీఫ్ పంట కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గరిష్టస్థాయిని చేరిందని చెప్పారు. ఇంతవరకు సుమారు 57 లక్షల టన్నుల మేరకు ఉత్పత్తి పెరిగిందనీ, శ్రీకాకుళం, విశాఖపట్నం, వరంగల్ జిల్లాలోని కన్ని ప్రత్యేక కేంద్రాలను మినహాయిస్తే, రాబోయే పరిస్థితి కూడా ఆశాజనకంగానే ఉందని, ప్రస్తుత సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఇదివరకు ఎన్నడూ లేనిరీతిగా 80 లక్షల టన్నులకు పైగా ఉంటుందనీ ఆయన తెలిపారు.

ధరల పెరుగుదలను గురించి ఆయన ప్రస్తావిస్తూ, వీటిని అదుపులో పెట్టే ముఖ్యసాధనాలు రాష్ట్ర ప్రభుత్వం చేతులలో లేవన్నారు. అయితే మొత్తం దేశంలో పోలిస్తే మనరాష్ట్రంలో వినియోగదారుల ధరల సూచి సంఖ్య తక్కువగానే ఉన్నదని ఆయన పేర్కొంటూ అయితే ఇంత మాత్రం చేత మనం నిశ్చింతగా ఉండవచ్చునని తాను అనడంలేదనీ, ధరల పెరుగుదలను అరికట్టేందుకు ప్రభుత్వం కొన్ని చర్యలను ప్రారంభించిందనీ చెప్పారు.

ఈ సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే పటిష్టమైన పంపిణీ విధానాన్ని నిర్వహించేందుకు మొదటిమెట్టుగా ధాన్యాన్ని,బియ్యాన్ని సేకరించడానికి తీవ్రంగా ప్రయత్నించడం జరిగిందనీ కార్డు పద్ధతిపై కంట్రోల్ వస్తువులను పక్షమంగా పంపిణీ చేసేందుకు రాష్ట్రమంతటా 13320 చౌక దుకాణాల ఏర్పాటు కలెక్టర్లకు ప్రభుత్వం అధికారం ఇచ్చిందని మంత్రి చెప్పారు.

విద్యార్థుల సమస్యలపై ముఖ్యమంత్రి ప్రభృతుల సంప్రదింపులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 19 : విశ్వవిద్యాలయ పాలక వర్గంలో విద్యార్థులకు ప్రాతినిధ్యం ఇచ్చే విషయాన్ని, విద్యార్థుల సమస్యలను గూర్చి విద్యార్థి సంఘాల ప్రతినిధులు, రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, విద్యామంత్రి, ముఖ్యమంత్రి నిన్న సచివాలయంలో సమావేశాలు సంభాషణలు జరిపారు.

ఎరువులపంపిణీలో లోపాలు: లోక్ సభలో మంత్రిఒప్పుకోలు

న్యూఢిల్లీ, మార్చి 19: ఎరువుల పంపిణీ వ్యవస్థలో లోపాలున్నాయనీ, పెట్రోలియం, రసాయనాల శాఖామంత్రి శ్రీ షేఖావత్ నిన్న లోక్‌సభలో అంగీకరించారు.

ఎరువుల ఉత్పత్తి, దిగుమతి పై అర్థగంట చర్చకు సమాధానమిస్తూ, ఎరువులు పెద ఎత్తున బ్లాక్‌మార్కెట్‌లో అమ్మబడుతున్నమాట కూడా యిదార్థమేనని ఆయన చెప్పారు.

బ్లాక్‌మార్కెట్‌ను నిరోధించడానికి పంపిణీ పెరుగుపర్చడానికి గాను ఎరువులను సహకార సంఘాలద్వారా అప్పజెయ్యవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించిందని ఆయన తెలిపారు.

దేశంలో జరిగే ఎరువుల ఉత్పత్తి, దేశం అవసరాల మధ్య వ్యత్యాసం అయిదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో కొనసాగే అవకాశం వున్నదని ఆయన అన్నారు.

—:o:—

కోర్టు గదిలో బీడీ కాల్చిన వ్యక్తికి రు20 జరిమానా

రాజకోట, మార్చి 19 : సాక్ష్యం చెప్పిన అనంతరం కోర్టు గదిలో బీడీ కాలుస్తున్న ఒక వ్యక్తికి నిన్నిక్కడ ప్రథమ తరగతి మేజిస్ట్రేటు 20 రూపాయలు జరిమానా విధించారు.

కిల్లీ నములుతున్న మరొక వ్యక్తికి మేజిస్ట్రేటు 2 రూపాయలు జరిమానావిధించారు

—:o:—

వాటర్‌గేట్ వ్యవహారం : న్యాయమూర్తి ఉత్తర్వు

వాషింగ్టన్, మార్చి 19 : వాటర్‌గేట్ వ్యవహారంలో అధ్యక్షుడు నిక్సన్ పాత్రగురించి తెలుపుతున్నట్లు విశ్వసించబడుతున్న గ్రాండ్ జ్యూరీ రహస్య నివేదికను అధ్యక్షుని అభిశంసన గురించి పరిశీలన జరుపుతున్న కాంగ్రెసు సంఘానికి అందజేయాలని న్యాయమూర్తి జాన్ సరికా నిన్న ఉత్తర్వు చేశారు.

చిత్ర విచిత్రం

తులాభారంలో భార్యా భర్తల 'సంగమం'

జీవితం విచిత్ర వ్యక్తుల సమ్మేళనం. మనందరం వయనించే బాటసారులం. విధి ఆడించే వింత నాటకంలో మనం పాత్రధారులం. మనుష్యుల మధ్య ఏర్పడే అనుబంధాలు, పరిచయాలు స్నేహాలు విచిత్ర పరిణామాలకు దారితీస్తుంటాయి. కొన్నిసార్లు సుఖ సంతోషాలు మరికొన్నిసార్లు కష్టనష్టాలు ఏర్పడడంలోనే మానవ జీవితం యిమిడి యుంది. వీటికి ముఖ్యత్వం పున్న కథను గొప్ప చిత్రమే శ్రీ రమణ చిత్రవారి "తులాభారం".

నిజ జీవిత భాగస్వాములు అయిన చలం శారద, చిత్ర జీవితంలో జంటగా నటించిన రెండవ చిత్రం ఈ "తులాభారం". మొదటిది "సంబరాల రాంబాబు". కొన్నేండ్ల తరువాత దంతపతులు నటించిన చిత్రం యిది. వల్లిక్ ప్రాసిక్యూటర్‌గా చలం అమోఘంగా నటిస్తే జీవితపు అన్ని రుచులను చవిచూచిన స్త్రీ మూర్తిగా శారద అద్భుతంగా నటించిన "తులా భారం" చిత్రం ఆంధ్ర ప్రేక్షకుల హృదయాలను దోచుకోవడానికి వచ్చే 12వ వస్తున్నది.

చిత్రసమీక్ష

ఆగలే లగ్‌జా

మన్‌మోహన్‌దేశాయ్ దర్శకత్వంలో ఎ.కె. నాడియాడ్‌వాలా తయ్యారుచేసిన హిందీచిత్రం "ఆగలే లగ్‌జా" ఆద్యంతం వినోదాత్మకంగా వున్నది. కిషోర్‌కుమార్, లతా మంగేష్‌కర్ పాడిన "దాదా కోసోనహీ చాడోగే తుమ్ మేరాసాథ్" వంటి చక్కటి పాటలు, మంచుకొండల దృశ్యాలు, మంచు మీద నడవడం (స్కేటింగ్) వంటి ఆకర్షణలు చిత్రానికి నిండు దనాన్ని తెచ్చి ప్రేక్షకులను రంజింపజేస్తాయి. కోట్యీశ్వరుని కుమార్తె ప్రీతిని ప్రేమించిన ప్రేమ్ అనే పేదయువకుని కథ ఈ చిత్రం. విదేశాల నుంచి తిరిగి వచ్చిన వైద్యునిగా తిత్తుస్తూన్నా ప్రేమ్‌కుమారునిగా ఆవిటానిగా హాస్టర్‌టిట్వూ, కోటీశ్వరునిగా వోంప్రకాష్ తమ నటనతో ప్రేక్షకుల ప్రశంసలకు పాత్రమవుతారు. నాయికా నాయకులుగా షర్మిలాటాగోర్, శశికపూర్ నటించారు. సంగీతం ఆర్.డి. బర్మన్. ఈ చిత్రాన్ని వెంకట రమణారావు విడుదల చేశారు.

వి. ఆర్.

దినఫలం

20—3—1974 బుధవారం
శక సం. 1895 ఫాల్గుణ మాసం 29

★ మేషం:—ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

★ వృషభం:—వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధుమిత్రులను కట్టుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ మిథునం:—కన్ని వ్యవహారాల్లో ఆందోళన కలుగుతుంది. అనవసరమైన వ్యయం చేస్తారు.

★ కర్కాటకం:—మీ ప్రయత్నాలు సఫలమగా సరవేరతాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు పెరుగుతాయి.

★ సింహం:—మీకార్యక్రమాలకుమార్పులు వస్తాయి. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

★ కన్య:—వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

★ తుల:—బంధువులకు సహాయం చేస్తారు. ప్రయాణాలు వాయిదా పడతాయి. దైవ కార్యాలు తలపెడతారు.

★ వృశ్చికం:—సంతోషకరమైన వార్తలను వింటారు. రహస్య వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ ధనుస్సు:—మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

★ మకరం:—మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉద్యోగంలో గౌరవం పెరుగుతుంది.

★ కుంభం:—సహచరులతో మీదిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

★ మీనం:—వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

— సు హాస్.

కొండపల్లి డాక్టరు హత్యకేసు: ముద్దాయికి యావజ్జీవ శిక్ష

ఖమ్మం, మార్చి 19 : కొండపల్లికి చెందిన డాక్టరు మోహనరావు హత్య కేసులో ఆరోపణలో ముద్దాయి అయిన వెంకటయ్యకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఖమ్మం జిల్లా జడ్జి శ్రీ ఎం. ఎస్.రావు తీర్పు చెప్పారు.

చనిపోయిన మోహనరావుకు ముద్దాయికి జరుగుతున్న వివాదాల నేపథ్యంలో ముద్దాయి, మరి ఇద్దరు వ్యక్తులు కలసి ఆయన్ను హత్య చేసారని ఆరోపణ. ఈ కేసు విచారణలో ముద్దాయి అయిన వెంకటయ్యకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఖమ్మం జిల్లా జడ్జి శ్రీ ఎం. ఎస్.రావు తీర్పు చెప్పారు.

★ విశాఖం:—వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలించవు. విద్యారంగంలో ఖ్యాతి లభిస్తుంది.

3 అగ్ని ప్రమాదాలు : 5 గురి మృతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19 : విశాఖపట్నం జిల్లాలోని బూరుగుపాలెం గ్రామంలో గత శనివారం అగ్నిప్రమాదం సంభవించి నలుగురు మరణించారు. 650 ఇళ్లు పరశురామప్రీతి అయినాయని పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

కర్నూలుజిల్లాలోని ఒదోనిలో గత శుక్రవారం అగ్నిప్రమాదంలో ఒక బాలుడు మరణించడం, 28 యిండ్లు తగులబడ్డాయని సమాచారం తెలుస్తున్నది.

ఇక్కడికి చేరిన వార్తల ప్రకారం తెనాలి తాలూకాలోని సుల్తానాబాద్ గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి 8 యిండ్లు దగ్ధమైనాయి. లక్ష రూపాయలుకుపైగా ఆస్తి నష్టమైనదని ఒకరు ఈ ప్రమాదంలో గాయపడినట్లు తెలుస్తున్నది.

ఉభయ కాంగ్రెస్‌ల రాజీ : మొరార్జీ వైఖరి

బొంబాయి, మార్చి 19 : ఉభయ కాంగ్రెస్ పార్టీలమధ్య రాజీకి తాము సుముఖులమని కన్ని పత్రికలలో వచ్చిన వార్తలు "పూర్తిగాన జరిగిన, విరాధారం" అని సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ అహ్మదాబాద్ నుంచి యిక్కడకు తిరిగివచ్చాక పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

ప్రధానికి, శ్రీ కామరాజుకు మధ్య చర్చలపై మీ అభిప్రాయం ఏమిటని అహ్మదాబాద్‌లో విలేకరులు అడిగారని, సమాధానమివ్వడానికి తాము నిరాకరించామని ఆయన తెలిపారు. ఈ విషయం తమ పార్టీ కార్యవర్గం ముందుకు రావడంకూడా జరగలేదని ఆయన అన్నారు.

గుజరాత్‌లో జరుగుతున్నది "విప్లవకరమైన విప్లవమ"ని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు. హింసను పరిత్యజించాలని, విద్యార్థులు తిరిగి తరగతులకు హాజరుకావాలని అయన కోరారు. నిశ్శబ్ద వాతావరణం ఏర్పడితేనే ఎన్నికలు సజావుగా జరగడం సాధ్యకారిస్తే అయన అన్నారు.

వెండి, బంగారం ధరలు

మార్చి 19 :

బొంబాయి మార్కెట్

వెండి రెడి	రు.	1250—00
బంగారం	రు.	497—00

కలకత్తా మార్కెట్

వెండి రెడి	రు.	1190—00

హైదరాబాదు మార్కెట్

వెండి 1 కిలో	రు.	1225—00
" 10 గ్రాములు	రు.	12—50

—:—

తిరువణ్ణామలై, మార్చి 19 : నలుగురు మాజీ ఎమ్మెల్యేలు శాసనసభ ముందు భాగాన చేరి నినాదాలు చేస్తూ వుండగా భద్రతా రక్షణ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు.

ఉత్తర కర్నాటక్‌లో విద్యుత్‌కు అంతరాయం

హుబ్లీ, మార్చి 19 : హుబ్లీలోగల విద్యుత్ సరఫరా కేంద్రంలోని ఒక యంత్రం పేలిపోవటంతో నిన్న రాత్రి ఉత్తర కర్నాటకలో కంతేసేపు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకుని యంత్రాన్ని బాగుచేశారు.

కర్నాటక అసెంబ్లీ : ఉప ఎన్నికలో కాంగ్రెస్ వోటమి

బెంగుళూరు, మార్చి 19 : కర్నాటక శాసన సభకు పైనూరు పట్టణంలోని కృష్ణరాజనియోజక వర్గం నుంచి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు పార్టీ వోడిపోయింది. సంస్థాకాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎం. వెంకటరింగయ్య జనసంఘం అభ్యర్థిపై 3700 వోట్లు తేడాలో నెగ్గాడు. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. వి. శ్రీనివాసరావుకు మూడవ స్థానం లభించింది.

—:o:—

పి. వి. విదేశపర్యటన

హైదరాబాదు, మార్చి 19 : మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ నెల 22న ఇక్కడి నుంచి బయలుదేరి ఇంగ్లాండ్, అమెరికా, పశ్చిమజర్మనీలలో మూడు నెలలపాటు పర్యటించడానికి సిద్ధపడ్డారు.

రు128కోట్లతో వార్షికప్రణాళిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 19; 1974—75 వార్షిక ప్రణాళిక పెట్టుబడి రు 128.35 కోట్లు మేరకు ఉండగలదని ఆర్థికమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నిన్న శాసనసభలో తమ బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు.

దీనిలో రు15.35 కోట్లు వ్యవసాయం, అనుబంధ కార్యక్రమాలకు, రు. 32 కోట్లు నీటిపారుదల పథకాలకు, రు. 46.50 కోట్లు విద్యుచ్ఛక్తికి, రు. 4.40 కోట్లు పరిశ్రమలకు, రు. 2.15 కోట్లు రవాణా కమ్యూనికేషన్‌లకు, రు. 20.43 కోట్లు సాంఘిక సంక్షేమ పథకాలకు కేటాయింపు జరిగిందనీ దీనిలో ప్రాథమిక విద్యకు రు. 135 లక్షలు, ప్రజారోగ్యంకింద రు. 100 లక్షలు, హరిజనులు, గిరిజనులు, మిగతా వెనుకబడిన వర్గాల వారికి ఇళ్ల స్థలాల సేకరణకు రు. 150 లక్షలు కేటాయించారు.

ఆర్థికాభివృద్ధికి తోడ్పడేబడ్జెట్: చవాన్ సమర్థన

